

మొగలిపురంలో పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరకులు అందజేస్తున్న గండి రవికుమార్



లయోలా వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత గండి రవికుమార్



94వ వార్డులో మహిళలకు పండ్లు, రొట్టెలు అందిస్తున్న పార్టీ నగర కార్యదర్శి యతిరాజుల నాగేశ్వరరావు



వృద్ధులకు అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ 96వ వార్డు అధ్యక్షుడు దాడి ఉమామహేష్

ఆదర్శ పాలకుడు వైఎస్ జగన్

- మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు
- మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్ సారథ్యంలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు
- 'పెందుర్తి'లో వాడవాడలా సేవా కార్యక్రమాలు



95వ వార్డు లక్ష్మీపురంలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు, యువకులు



సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో పార్టీ నాయకులకు కేక్ తినిపిస్తున్న అన్నంరెడ్డి అదీప్‌రాజ్

పెందుర్తి: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో శనివారం ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సారథ్యంలో వాడవాడలా వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాంపురంలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా భారీ కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లు పార్టీలు, ప్రాంతాలు, కులమతాలకు అతీతంగా వైఎస్ జగన్ పాలనలో పేదలకు నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ప్రజలకిచ్చిన మాట ప్రకారం సీఎంగా వైఎస్ జగన్ ఆదర్శవంతమైన పాలన అందించారన్నారు. కూటమి పాలనలో ఆరు నెలలు తిరగకముందే రాష్ట్రంలో ప్రజలు వైఎస్ జగన్ పాలన కావాలని కోరుకోవడం కనిపిస్తోందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను కూటమి ప్రభుత్వం వేధింపులకు గురిచేసినా.. పట్టుదలగా నిలబడ్డారని కొనియాడారు. రానున్న రోజుల్లో పార్టీ అధినేత వైఎస్ జగన్ సారథ్యంలో ప్రజా పోరాటాలు చేసి మరోసారి అధికారం దిశగా అడుగులు వేద్దామని బూడి పిలుపునిచ్చారు.

ప్రజల పక్షాన పోరాడుదాం

అదీప్‌రాజ్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి ప్రజల పక్షాన పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బయిలపూడి భగవాన్ జయరామ్, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పిలి కనకరాజు, మధుపాడ అంజి, గండ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు, గండి రవికుమార్, ఉగ్గిన గోవింద, పాలిశెట్టి సురేష్‌రాజ్, రాపర్తి మాధవరావు, చొప్పా నాగరాజు, మోపాడ అప్పారావు, బోకం రామునాయుడు, సబ్బవరపు ముత్యాలనాయుడు, కోడిగుడ్ల దేవిసాంబ, మనాలత జోబ్‌దాస్(చిన్ని), మెంటి మహేష్, చందుయాదవ్, పూర్ణ, శ్రీనివాసరెడ్డి, నదియా, యతిరాజుల నాగేశ్వరరావు, నూకరత్నం, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్ ఆధ్వర్యంలో పెందుర్తి లయోలా వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ముందుగా గండి రవి చేతుల మీదుగా కేక్ కట్‌చేశారు. మరోసారి వైఎస్ జగన్ సీఎం కావాలని పేదలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. పార్టీ నాయకులు యడ్ల నాయుడు, ఐడీ బాబు, సిరపరపు వాసు, ఎమ్మెల్యే దేముడు, గండి ముత్యాలు, అంగటి సూరి, బోకం లక్ష్మి, గోతిరెడ్డి కాసు, బైలపూడి బంగారయ్య తదితరులు పాల్గొన్నారు

- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత శరగడం చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో పెందుర్తిలో వైఎస్ జగన్ జన్మదినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా వైఎస్ జగన్ పాలన సాగించారన్నారు. వందలాదిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.
- లయోలా వృద్ధాశ్రమంలో వైఎస్సార్‌సీపీ 96వ వార్డు అధ్యక్షుడు దాడి ఉమామహేష్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పార్టీ నాయకులు దొగ్గ గౌతమ్, వేణమ్మ, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 95వ వార్డు లక్ష్మీపురంలో పార్టీ సీనియర్ నాయకులు రాపర్తి మాధవరావు, మనాలత జోబ్‌దాస్(చిన్ని) ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అన్నందరెడ్డి అదీప్‌రాజ్ కేక్ కట్ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు అయిత ఎర్రయ్య, ఆకుల గుణాకర్, చందుయాదవ్, బొట్ట గోవింద్, తామర్ల నర్సింగ్, ఆకుల వాసు, దేముడుబాబు, లక్ష్మణ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.
- 94వ వార్డు వేపగుంట సమీపంలోని అప్పలనర్సయ్య కాలనీలో పార్టీ నగర కార్యదర్శి యతిరాజుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.
- 97వ వార్డు సుజాతనగర్‌లో పార్టీ వార్డు అధ్యక్షుడు మెంటి మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. పార్టీ నాయకురాలు లీలావతి, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.
- వేపగుంట ముత్యమాంబ కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకులు తామర్ల నర్సింగ్, బల్ల రాంబాబు, స్థానిక యువకుల ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సందడి చేశారు.

98వ వార్డులో..

సింహాచలం: జీవీఎంసీ 98వ వార్డు అడవివరంలోని ఒక కల్యాణ మండపంలో వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు కేక్ కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు. వార్డు మాజీ అధ్యక్షుడు పీతల అప్పలరాజు, నాయకులు బోర కృష్ణారెడ్డి, ధమ్ము ఎర్రాజీరావు, మజ్జి అప్పలరమణ, ఆకుల నాగరాజు, మజ్జి ధర్మా, ఆదిరెడ్డి, బోర లక్ష్మణరెడ్డి, మధురెడ్డి, అశోక్, జె.అప్పారావు, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పరవాడలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, పార్టీ నేతలు

మనసున్న నేత వైఎస్ జగన్

పరవాడ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు, వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త పట్టుదలతో కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ నేతలకు తినిపించారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ మంచి మనసున్న వైఎస్ జగన్‌ను అధికారంలోకి తీసుకురాకుండా పొరపాటు చేశామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పాటుపడాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు నియోజకవర్గ ప్రజల తరఫున అదీప్‌రాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పార్టీ సీనియర్ నాయకుడు చుక్క రామునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కోన రామారావు, వైస్ ఎంపీపీ బి.నాగేశ్వరరావు, పార్టీ నేతలు చల్లా కనకరావు, మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, మండల మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు, పైల హరీష్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ జగన్

సబ్బవరం: సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానుల మధ్య వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని కొనియాడారు. గత ఐదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, పార్టీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్, పార్టీ మండల కన్వీనర్ కర్రి బాబు, బోకం రామునాయుడు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్‌రాజ్, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కాపుశెట్టి శేషుబాబు, సీనియర్ నాయకులు సబ్బవరపు నారాయణమూర్తి, వనం అచ్చెంనాయుడు, రాపేటి రాము, వడ్డాది అప్పలరాజు, పల్ల కృష్ణ, కనకరాజు, పిల్లల అప్పలనాయుడు, బైలపూడి రామారావు, దెడ్డం పద్మావతి, పెచ్చేటి రమేష్‌నాయుడు, సబ్బవరపు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వితరణ

సబ్బవరం మండలంలోని మొగలిపురంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసం వద్ద ముందుగా పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలతో కలిసి కేక్ కట్‌చేసి వారికి తినిపించారు. అనంతరం గ్రామంలోని పారిశుధ్య కార్మికులకు రవికుమార్ చేతుల మీదుగా నిత్యావసర సరకులు రైస్ బ్యాగ్, ఆయిల్ ప్యాకెట్లు, కందిపప్పు, పంచదార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ పాలనలో అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదల బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేసి వెలుగులు నింపారన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు వంటివి నిర్మించి ప్రజల ముంగిటకే పాలన అందించారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు, ఉప సర్పంచ్ సిరపరపు వాసు, పార్టీ సీనియర్ నాయకులు ఐ.డి.బాబు, దేముడు, గండి ముత్యాలనాయుడు, అంగటి సూరి, బోకం లక్ష్మి, గోతిరెడ్డి కాసు తదితరులు పాల్గొన్నారు.



అడవివరంలో కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు ఈశ్వరరావు



97వ వార్డు సుజాతనగర్‌లో కేక్ కట్‌చేస్తున్న మెంటి మహేష్



పెందుర్తిలో కేక్ కట్‌చేస్తున్న సీనియర్ నేత శరగడం చిన అప్పలనాయుడు



వేపగుంట ముత్యమాంబ కాలనీలో వేడుకలు నిర్వహిస్తున్న యువకులు

క్లుప్తంగా

గోదాదేవికి విశేష పూజలు



సింహగిరిపై ఆలయ బేడా మండపంలో గోదాదేవి తిరువీధి ఉత్సవం

సింహాచలం: సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం గోదాదేవికి తిరువీధి నిర్వహించారు. ఉదయం అమ్మవారి సన్నిధిలో పాశుర విన్నపం చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని పల్లకిలో కొలువుదీర్చి, ఆలయ బేడా మండపంలో తిరువీధి నిర్వహించారు. విశేషంగా హారతులిచ్చారు. అర్చకుడు రాజీవ్ తదితరులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

వెంకన్న ఆలయంలో..

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన కొండదిగువ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి ఉత్సవమూర్తిని శోభాయమానంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలోని వేదికపై కొలువుదీర్చారు. పాశుర విన్నపం అనంతరం హారతులిచ్చారు. భక్తులు, మహిళలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని వేంకటేశ్వర స్వామిని, గోదాదేవిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు భార్గవ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆర్‌బీఐ క్విజ్‌లో 'ఆదర్శ్' విద్యార్థుల ప్రతిభ



సర్టిఫికెట్లు అందుకున్న కళాశాల విద్యార్థులు

పెందుర్తి: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో కొద్ది రోజులుగా జరుగుతున్న ఆర్‌బీఐ క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. మొత్తం 60 మంది విద్యార్థులకు కరస్పాండెంట్ ఇ.థియోఫిలస్, ప్రిన్సిపాల్ ఫ్లోరా చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్పన్న అన్నప్రసాద పథకానికి లక్ష విరాళం



దాత కుమారుడు ఈశ్వరరావుకు బాండ్ అందజేస్తున్న సూపరింటెండెంట్ విక్రమ్

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్నప్రసాద పథకానికి శనివారం సింహాచలానికి చెందిన లోగిశ దుర్గమ్మ అనే దాత లక్ష 5వేల ఒక్క రూపాయి విరాళాన్ని అందజేశారు. సింహగిరికి కుటుంబసమేతంగా వచ్చిన దాత కుమారుడు లోగిశ ఈశ్వరరావు సంబంధిత విరాళాన్ని నగదురూపంలో సింహగిరిపై పీఆర్వో కార్యాలయంలో అందజేశారు. దేవస్థానం తరఫున ప్రోటోకాల్ పర్యవేక్షణాధికారి విక్రమ్ బాండ్ అందించారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి ప్రసాదం, శేషవస్త్రాన్ని అందజేశారు. సీనియర్ అసిస్టెంట్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

పెందుర్తి టీటీడీసీలో జాబ్‌మేళా రేపు

మురళీనగర్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23న పెందుర్తి టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లానైపుణ్యాభివృద్ధి అధికారి టి.చాముండేశ్వరరావు తెలిపారు. వరుణ్ మోటార్స్, బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్నోవ్ స్టోర్స్, వరుణ్ బజాజ్ కంపెనీలు మేళా పాల్గొంటున్నాయి. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఏదైనా డిగ్రీ, డిప్లమా, బి.టెక్ పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చు. ఎంపికైన అభ్యర్థులు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలో ఉద్యోగం చేయాల్సి ఉంటుంది. వివరాలకు 90147 66143లో సంప్రదించవచ్చు.

వెంకటాద్రిపై ప్రత్యేక పూజలు



అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



పూజలందుకున్న వెంకన్న

పెందుర్తి: వెంకటాద్రిపై జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఆరో రోజు శనివారం వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మహర్షి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో వేకువజామున హారతి, సేవాకాలం, శాత్తుమొరై, తీర్థగోష్టి నిర్వహించారు. తిరుప్పావై 6వ పాశురం వినిపించారు. అనంతరం ఈవో నీలిమ పర్యవేక్షణలో వందలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో తులాభారం ఇచ్చి, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

ప్రకటనలు, ఆఫర్లపై అప్రమత్తత అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

పరవాడ: ప్రకటనలు, ఆఫర్లపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని కన్స్యూమర్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ సూచించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకుని కన్స్యూమర్ రైట్స్ సేఫ్‌గార్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో వాడచీపురుపల్లి జెడ్పీ పాఠశాలలో 'వినియోగదారుల న్యాయ పాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం' అన్న అంశంపై శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. వినియోగదారుల హక్కులు, చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతీ వస్తువుకు రసీదు తీసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే ముందు వినియోగదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు, సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కార మార్గాలు, హాల్‌మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత, తూనికల్లో తేడాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనైతిక వ్యాపారాలు, తప్పుతోవ పట్టించే ప్రకటనలను అరికట్టడానికి వినియోగదారుల చట్టం ప్రకారం ప్రభుత్వం మూడేళ్ల నిషేధం విధిస్తుందని వెంకటరమణ తెలిపారు.

విద్యాసంస్థల్లో సదస్సులు

సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని అన్ని విద్యాసంస్థల్లో వినియోగదారుల హక్కుల రక్షణపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా వినియోగదారుల రక్షణ చట్టం అన్న అంశంపై జరిగిన డిబేట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విక్టోరియారాణి, ముత్యాలమ్మపాలెం మైలపల్లి అప్పన్న సొసైటీ ప్రతినిధులు చుక్క సోమేశ్వరరావు, సూరాడ రాజేంద్ర, వాసుపల్లి పుష్యమిత్ర, కన్నూరి సన్యాసిరావు పాల్గొన్నారు.

ధ్యానంతో ప్రశాంతత



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న శిక్షకురాలు తులసి

సబ్బవరం: ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సీతాలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ ఉరుకులు, పరుగులతో జీవితం గడుపుతున్నారన్నారు. ఆధ్యాత్మిక చింతనకు ధ్యానం ఒక మార్గమని, ధ్యానం చేయడం ద్వారా శారీరకమైన మార్పులతో కూడిన మానసిక రుగ్మతలు పోతాయని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రమం తప్పకుండా ధ్యానం, యోగాలను క్రమం తప్పకుండా ఆచరించాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శంకర్, కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్.సత్యనారాయణ, అశోక్, వై.టి.రాజేష్, ఎం.వి.రామకృష్ణ, లక్ష్మి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త లెక్కల గణేష్ పాల్గొన్నారు.

ఒత్తిడికి ధ్యానమే ఔషధం

పెందుర్తి: విద్యార్థి దశలో ఒత్తిడిని అధిగమిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారని ధ్యాన శిక్షకురాలు శరగడం తులసివరలక్ష్మి అన్నారు. ఒత్తిడి(స్ట్రెస్) నివారణకు ధ్యాన సాధన ఒక్కటే మందు అని చెప్పారు. స్థానిక అమృత ఫిజియోథెరపీ విద్యా సంస్థలో ధ్యానంపై నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉత్తమ ఫలితాలు సాధించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న విద్యార్థుల చదువు/శిక్షణకు నిరంతర ధ్యాన ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుందన్నారు. రోజూ నిర్ణీత సమయంలో ధ్యాన సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మేధాశక్తిని సాన పట్టినట్టు అవుతుందన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. విద్యా సంస్థ డైరెక్టర్ నందూరి లక్ష్మినరసింహం, ప్రిన్సిపాల్ నర్సింగ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్‌కు జాతీయ స్థాయి బహుమతి



చత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయశర్మ నుంచి బహుమతి అందుకుంటున్న బంగార్రాజు

సింహాచలం: శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి జాతీయ స్థాయి బహుమతి లభించింది. చత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్‌లో శుక్రవారం జరిగిన ఆలిండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్‌లో శంకర్ ఫౌండేషన్ నెలవారీ న్యూస్‌లెటర్ విజనరీ ఇన్‌సైట్స్‌కు ద్వితీయ బహుమతి లభించింది. దీనిని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విజయశర్మ చేతుల మీదుగా శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.బంగార్రాజు (పీఆర్ అండ్ లైజన్) అందుకున్నారు. సదస్సులో పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్, సెక్రటరీ జనరల్ డాక్టర్ పీఎల్‌కే మూర్తి, రాయ్‌పూర్ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ షాహిద్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ జీఎం కె.రాధాకృష్ణన్, డీజీఎం వి.రమేష్‌కుమార్ బంగార్రాజును అభినందించారు.

కార్పొరేటర్ భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

- చినముషిడివాడ రెవెన్యూ సదస్సులో సీపీఐ ఫిర్యాదు



రెవెన్యూ సదస్సులో అధికారులకు ఫిర్యాదు చేస్తున్న సీపీఐ నాయకులు

పెందుర్తి: జీవీఎంసీ 97వ వార్డు పరిధిలో కార్పొరేటర్ శానాపతి వసంత, ఆమె భర్త, టీడీపీ నేత శానాపతి శంకరరావు, అతడి కుటుంబ సభ్యులు చేస్తున్న భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేకాధికారి సీతారామారావుకు ఫిర్యాదు చేశారు. చినముషిడివాడలోని ఇందిర ప్రియదర్శిని జీవీఎంసీ కల్యాణ మండపంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, ఆమె భర్త, కుటుంబ సభ్యులు చినముషిడివాడ, సుజాతనగర్ ప్రాంతాల్లో చేస్తున్న భూ ఆక్రమణలను ఆధారాలతో సహా సీపీఐ నాయకులు ఆర్.శ్రీనివాస్, వై.రాంబాబు అధికారులకు అందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. బర్మన్‌నగర్‌లో సమస్యలు పరిష్కరించాలని స్థానికులు వినతిపత్రం అందించారు. వార్డులో పలు రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడీపీ వార్డు నేత శానాపతి శంకరరావు అధికారులకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌కుమార్, కార్పొరేటర్లు శానాపతి వసంత, ముమ్మన దేముడు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వివాదాల పరిష్కారానికే సమన్వయ కమిటీ



మాట్లాడుతున్న తహసీల్దార్ చిన్నికృష్ణ తదితరులు

సబ్బవరం: మండల స్థాయిలో సివిల్ నేచర్ ఉన్న భూ తగాదాలతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకే ప్రతీ శనివారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి. చిన్నికృష్ణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో పలు వివాదాలపై చర్చించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కమిటీలో మండల స్థాయి ఉన్నతాధికారులు ఉంటారని, ఆయా వివాదాలకు సంబంధించిన వాదన, ప్రతివాదనలు విని సాధ్యమైనంత వరకు మండల స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తారని చెప్పారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా కోఆర్డినేషన్ కమిటీకి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. సమావేశంలో ఎంపీడీవో పద్మజ, సీఐ పిన్నింటి రమణ తదితరులు పాల్గొన్నారు.